# విద్యా వలంటీర్ల నియామకం 80 శాతం పూర్తి

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన విద్యా వలంటీర్లు 80 శాతం మంది ఎంపికైన వారు రిపోర్టు చేశారని విద్యా శాఖ ధృవీకరించింది. మొత్తం భర్తీ చేయాల్సిన 9,335 విద్యా వాలంటీర్లలో 8,439 మంది అభ్యర్థులు విద్యా వాలంటీర్లుగా పాఠశాలల్లో రిపోర్టు చేశారు. మరో 896 మంది అభ్యర్థులు మెరిట్‌లో ఉన్నప్పటికీ వారు రిపోర్టు చేయలేదు. ఆయా విద్యా వాలంటీర్ల పోస్టులను సెకండ్ మెరిట్ అభ్యర్థులతో భర్తీ చేస్తామని ఆ శాఖ అధికారులు తెలిపారు.